www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -194 గురువారం 26 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాల్సిందే

లేకుంటే పార్లమెంట్ వేదికగా యుద్ధం

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ

2లో.

## హైడ్రాకు మరింత బలగం

169మందిని కేటాయిస్తూ ఉత్తర్వులు



2లో.



# దసరా నాటికి ఇందిరమ్మ కమిటీలు

- లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు
- కేంద్రం ఇచ్చే ఆవాస్ యోజన ఇళ్లు పొందాలి
- రాజీవ్‌స్వగృహ ఇళ్లను వెంటనే వేలం వేయండి
- గృహనిర్మాణంపై సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్, సెప్టెంబర్ 25 ప్రజావినికిడి:

దసరా నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న రాజీవ్ స్వగృహ ఇళ్లను వేలం వేయాలని సూచించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించాలని సూచించారు. గృహనిర్మాణశాఖపై సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. దసరా పండుగ నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. గ్రామ/ వార్డు, మండల/ పట్టణ, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటుకు విధివిధినాలు ఒకట్రెండు రోజుల్లో రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి అన్నారు.

మిగతా 2లో.

## మూసీనది అభివృద్ధి ప్రాజెక్టులో కీలక ముందడుగు



### అత్తాపూర్ వద్ద మూసీ నదిలో నిర్మాణాల పరిశీలన

### మూసీ కార్పొరేషన్ ఎండీ దాన కిషోర్ వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 25 ప్రజావినికిడి:మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టుకు కీలక ముందడుగు పడింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్ వద్ద మూసీ నదిలో నిర్మాణాలను ఆర్డీవో వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించారు. నాలుగు బృందాలుగా ఏర్పడిన అధికారులు మూసీ నదిపై ఉన్న అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. నివాసాలు, దుకాణాల అనుమతుల వివరాలు సేకరిస్తున్నారు. పనులను ప్రారంభించేందుకు అవసరమైన భూసేకరణ, నిర్వాసితులకు రెండు పడక గదుల ఇళ్లు ఇచ్చేందుకు సర్కారు సిద్ధమైంది. నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న 16 వేల ఇళ్లను మూసీ నిర్వాసితులకు ఇచ్చేలా మంగళవారం ప్రభుత్వం జీవో జారీ చేసింది. కొన్ని నెలలుగా 3 జిల్లాల పరిధిలోని మూసీ నదిపై సర్వే జరిగింది.

మిగతా 2లో.

# హైడ్రా పేరుతో హైడ్రామాలు

- చిట్టినాయుడు ఉంటేనే..కెసిఆర్ విలువ తెలుస్తుంది
- చేసింది చెప్పకోక పోవడం వల్లనే ఓడిపోయాం
- మళ్లీ రాష్ట్రంలో వచ్చేది మన ప్రభుత్వమే..
- స్టేషన్ ఘనపూర్‌లో ఉప ఎన్నిక రావడం ఖాయం
- వరంగల్ వెస్ట్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కెటిఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 25,(జర్నలిస్ట్ వార్త):

ఓటమి కూడా మనకు మంచిదే.. గాడిద ఉంటేనే గుర్రం విలువ తెలుస్తుంది.. చిట్టినాయుడు ఉంటేనే కదా కేసీఆర్ విలువ తెలుస్తుంది... ఆడ బిడ్డలతో పెట్టుకుంటే రేవంత్ రెడ్డి లగ్గం పక్కా చేస్తారు అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం నాడు తెలంగాణభవనలో వరంగల్ వెస్ట్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

మిగతా 2లో.



# ప్రమాణాలు లేని కాలేజీల మూసివేతకు వెనకాడం

- స్కిల్ లేకుండా డిగ్రీ పట్టాలతో రోడ్డెక్కుతున్న విద్యార్థులు
- నాణ్యమైన విద్యను అందించడంలో కాలేజీలు విఫలం
- గంజాయికి బానిసలుగా..పెడ్లర్స్‌గా మారుతున్న యువత
- ఉద్యోగ,ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వం కృషి
- బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్, సెప్టెంబర్ 25 ప్రజావినికిడి:నాణ్యతలేని విద్యను బోధించే ఇంజనీరింగ్ కాలేజీల గుర్తింపును రద్దు చేయడంలో వెనకాడబోమని సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇంజనీరింగ్ పట్టభద్రులకు సబ్జక్టుపై కనీస పరిజ్ఞానం కూడా లేకుండా పట్టా పుచ్చుకుని వస్తున్నారని అన్నారు. ఇలాంటి వారికి ఉద్యోగాలు దొరకడం లేదని అన్నారు. స్కిల్స్ లేకుండా వస్తున్న విద్యార్థుల కారణంగా వారు ఎక్కడా రాణించలేక పోతున్నారని అన్నారు. అందుకే యువతకు స్కిల్స్ నేర్పే క్రమంలో స్కిల్ వర్సిటీని ప్రారంభించామని అన్నారు. దీనికి మహీంద్రా కంపెనీ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా అధినేతగా ఉంటారని అన్నారు.

మిగతా 2లో.



# మంత్రులతో ముఖాముఖిలో ఫిర్యాదుల వెల్లువ

- నాలుగున్నర గంటల పాటు గాంధీభవన్‌లో 'మంత్రులతో ముఖాముఖీ' కార్యక్రమం
- ప్రజాభవన్‌లో ఇచ్చిన దరఖాస్తులకు మోక్షం కలగలేదు..అందుకే ఈ కార్యక్రమానికి వచ్చాం
- తమ సమస్యలను మంత్రి దామోదర్‌తో ఏకరువు పెట్టిన ప్రజలు, కార్యకర్తలు
- 285కు పైగా దరఖాస్తులను స్వీకరించిన మంత్రి
- 30 ఫిర్యాదులకు వెంటనే పరిష్కారం



హైదరాబాద్ సెప్టెంబర్ 25 ప్రజావినికిడి:

ప్రజా పాలన లో భాగంగా 'మంత్రులతో ముఖాముఖీ' కార్యక్రమం బుధవారం గాంధీభవన్‌లో అట్టహాసం గా ప్రారంభమయ్యింది. ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకునేందుకు ప్రజలు బారులు తీరారు. మొదటి రోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు దాదాపు నాలుగున్నర గంటలపాటు నిర్విరామంగా ఈ కార్యక్రమం కొనసాగింది. మొదటి రోజు ఈ కార్యక్రమంలో భాగంగా సిడబ్లూసీ సభ్యులు, వై ద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ న ర్సింహ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీ కరించారు. అయితే, గతంలోనూ తాము ప్రజాభవన్‌లో దరఖాస్తులను ఇచ్చామని ఇప్పటివర కు వాటికి పరిష్కారం దొరకలేదని అందుకే ఇ క్కడకు వచ్చామని ప్రజలు మంత్రితో పేర్కొన డం విశేషం. విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, వైద్య సేవలు అవసరం ఉన్నవారు, డ బుల్ బెడ్‌రూం, రేషన్ కార్డులు, రెవెన్యూ సమస్యలు ఇలా అనేక సమస్యలపై ప్రజలు దరఖాస్తులు అందజేశారు. మహిళలు, వికలాంగులు, గర్భిణులు,వృద్ధుల కోసం ప్రత్యేకకౌంటర్‌లు ఏ ర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తులకు స్వీకరించినప్పుడు మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వాటిని పరిష్కరించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చిన దరఖాస్తులను టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు టిపిసిసి సిబ్బంది కంప్యూటర్ లో శాఖల వారీగా దరఖాస్తులను నమోదు చేశారు..



2లో.

## రానున్న నాలుగేళ్లలో 12 లక్షల ఎకరాలకు నీరు

త్వరగా ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టులు పూర్తి

పాలమూరు ప్రాజెక్టులను పరిశీలించిన మంత్రులు

# ప్రమాణాలు లేని కాలేజీల మూసివేతకు వెనకాడం

(మొదటి పేజి తరువాయి)
తెలంగాణ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలన్నదే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు మాసబ్‌ట్యాంక్‌లో బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్ ప్రారంభించి ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణలో ఉన్న యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. విద్యా బుద్దులు నేర్చాని ఉపాధి అవకాశాలతో పేరు తీసుకురావాల్సిన యువత పక్కదారి పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, ఇతర డ్రగ్స్ మత్తులో ఊగుతోందని ఆందోళన చెందారు. డ్రగ్స్ కల్చర్ చాలా ప్రమాదకరంగా మారుతోందన్నారు రేవంత్. ముఖ్యంగా బీటెక్ విద్యార్థులు ఈ డ్రగ్స్ బారిన ఎక్కువ పడుతున్నారని ఇది మరింత ఆందోళనకరమన్నారు. వారు డ్రగ్స్ వాడటమే కాకుండా పెడ్లర్స్‌లా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని పోలీసులు ఎప్పటికప్పుడు పట్టుకొని కౌన్సిలింగ్ ఇవ్వడం చేస్తున్నారని అన్నారు. లా ఇంజినీరింగ్ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడటానికి కాలేజీలు కూడా ఓ కారణమని ఆరోపించారు. విద్యాబోధన సరిగా లేకపోవడం, కాలేజీలో పట్టించుకునే వాళ్లు లేకపోవడంతో ఇలాంటి పరిస్థితి వస్తోందని అన్నారు. అందుకే కచ్చితంగా వీటిపై దృష్టి పెట్టాలని కాలేజీలకు సూచించారు. విద్యాబోధనపై దృష్టి పెట్టకుంటే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. అవసరమైతే కాలేజీ గుర్తింపు కూడా రద్దు చేసేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రభుత్వం తరఫున యువతకు ఎన్ని విధాలుగా సాయం చేయాలో అన్ని విధాలుగా సాయం చేస్తున్నామని వాటిని అందిపుచ్చుకొని ఎదగాలని సీఎం సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తూనే ప్రైవేటు పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించే ఏర్పాట్లు కూడా చేస్తున్నామని తెలిపారు. ఎలాంటి కోర్సులు చదవాలి ఏ విభాగంలో స్కిల్ డెవలప్‌మెంట్ చేయాలో కూడా పరిశ్రమలతో చర్చిస్తున్నామన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను గుర్తించి అన్ని శాఖల్లో భర్తీ ప్రక్రియ చేపట్టామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. మాసబ్‌ట్యాంక్‌లో బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్‌ను సీఎం, మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఇంజినీరింగ్, డిగ్రీ విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) రంగాల్లో ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా వినూత్న కోర్సుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా స్కిల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసినా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పోదు. దీని తీవ్రతను మా ప్రభుత్వం గుర్తించింది. ఏటా 3లక్షల మంది పట్టాలు తీసుకుని బయటకు వస్తున్నారు. ఉపాధి అవకాశాలపై పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడాం. ఎలాంటి కోర్సులు చదివిన వారు కావాలని వారిని అడుగుతున్నాం. నిరుద్యోగ యువత డిమాండ్-సప్లయ్ సూత్రం గుర్తుంచుకోవాలి. డిగ్రీ చదివేవారు భవిష్యత్తు దిశగా ఆలోచించాలి. కొందరు విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకోవడం లేదు. బ్యాంకులు, బీమా రంగాల్లో ఎక్కువ ఉద్యోగాలు ఉన్నాయి. నాయకుడిగా రాణించాలన్నా నైపుణ్యం ఉండాలి. ఉద్యోగాలు, ఉపాధి లేకుంటే చెడు వ్యసనాల వైపు వెళ్లే ప్రమాదం ఉంది. బీటెక్ చదివిన వారు కూడా డ్రగ్స్ విష వలయంలో చిక్కుకుంటున్నారు. ఈ సమస్య నిర్మూలనకు కార్యక్రమం చేపట్టాం. ప్రభుత్వం ఒక్కటే దీన్ని పరిష్కరించలేదు. అందరూ కలిస్తేనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం. మారుతున్న కాలానికి అనుగుణంగా మారాలి. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థులు జాబ్ స్కిల్స్ నేర్చుకోవడం లేదు. కొన్ని కళాశాలల్లో అధ్యాపకులు, వసతులు ఉండటం లేదు. కళాశాలలు ఇలాగే కొనసాగితే గుర్తింపు రద్దు చేసేందుకు వెనుకాడం. త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేస్తాం. టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో 30లక్షల మంది నమోదు చేసుకున్నారు. రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తర్వాత కూడా 60లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. డీఎస్సీ, గ్రూప్స్ విభాగాల్లో మరో 35వేల ఉద్యోగాల భర్తీ చేపట్టాం. త్వరలో మరో 35వేల పోస్టులు భర్తీ చేస్తాం. ఎంత చదువుకున్నా నాలెడ్జ్, కమ్యూనికేషన్ ఉంటేనే మంచి ఉద్యోగాలు వస్తాయని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా పేరుతో హైడ్రామాలు


(మొదటి పేజి తరువాయి)
ప్రస్తుతం మనం సంధికాలంలో ఉన్నాం. ప్రతిపక్ష పాత్ర మనకు కొత్త. ఒక్క జిల్లా కమిటీలో మనం అనుకుంటే 8 వందల మందికి పదవులు ఇచ్చుకోవచ్చు. డీఎంకే పార్టీ 76 ఏళ్లుగా తమిళనాడులో రాజకీయాలు శాసిస్తోంది. 24 ఏళ్ల పార్టీ మనది. ఇంకా వందేళ్లు ఉండాలంటే మనం మరింత ధృడంగా తయారు కావాలి. వచ్చే మన ప్రభుత్వంలో వినయ్ భాస్కర్ మంత్రి అవుతారు. ప్రజలకు అందుబాటులో ఉండే వినయ్ భాస్కర్ ఓడిపోవటం నన్ను ఆశ్చర్యానికి గురిచేసింది. మనం చేసింది చెప్పుకోలేదు. కానీ వాళ్లు చేయని దానికి క్రెడిట్ తీసుకుంటున్నారు. దేశంలో అత్యధికంగా జీతాలు ఇచ్చినప్పటికీ ఉద్యోగులు మనకు దూరమయ్యారని అన్నారు. అసలు ముఖ్యమంత్రిని అవుతానని రేవంత్ రెడ్డి కూడా అనుకోలేదని... ఈ విషయాన్ని ఆయన దోస్తులే తనకు చెప్పారన్నారు. లంకెబిందెలు ఉంటాయనుకున్నా అని అన్నాడని... లంకెబిందెల కోసం దొంగలు కదా వెతికేది అని కామెంట్స్ చేశారు. కొంతమంది పార్టీ నుంచి పోతే పోనివ్వాలని.. కుండ పగిలినా సరే కుక్క బుద్ధి తెలుస్తుందన్నారు. పెద్ద పెద్ద నాయకులు మంచి మంచి పదవులు తీసుకొని పార్టీని వదిలి వెళ్లారన్నారు. మన వాళ్ల ఇళ్ల చుట్టు తిరిగి సిగ్గు లేకుండా కండువాలు కప్పి చేర్చుకున్నది ముఖ్యమంత్రి కాదా. మన ఎమ్మెల్యేలే కొట్టుకున్నారని శ్రీధర్ బాబు మాట్లాడు తున్నాడు. ఇజ్జత్, మానం ఉన్నోడు అట్ల మాట్లాడుతాడా? గాంధీ మా ఎమ్మెల్యే అయితే ఆయనకు కండువా కప్పిన దౌర్భాగ్యుడు ఎవరు? మీ ముఖ్యమంత్రి కాదా? స్టేషన్ ఘన్‌పూర్‌లో బరాబర్ ఉపఎన్నిక వస్తది. తప్పకుండా మనమే గెలుస్తాం. చిట్టి నాయుడు, వాళ్ల అన్నదమ్ములు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. నీ బావమరది కంపెనీకి 2 కోట్లు లాభం ఉంటే రూ.1,137 కోట్ల పనులు ఎలా ఇచ్చావ్? ' అని ప్రశ్నించారు. 9 నెలలుగా రేవంత్ రెడ్డికి రక్షణకవచంలాగా బీజేపీ ఉందని ఆరోపించారు. గుజరాత్ మోడల్ ఫేక్ అని రాహుల్ గాంధీ అంటే గుజరాత్ మోడల్ బెస్ట్ అని రేవంత్ రెడ్డి అంటున్నారని తెలిపారు. హైడ్రా అనే హైడ్రామా వరంగల్‌లో కూడా మొదలైతది అంటూ కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో విచక్షణారహితంగా నిరుపేదల ఇండ్లను కూల్చివేస్తున్న వైనంపై కేటీఆర్ ఫైర్ అయ్యారు. హైడ్రా కూల్చివేతలతో ప్రభుత్వం అనాగరిక చర్యలకు పాల్పడుతున్నదని మండిపడ్డారు. చిన్న పిల్లలు పుస్తకాలు తీసుకుంటాం అంటే కూడా సమయం ఇవ్వకుండా అధికారులు మెడలు పట్టి బైటికి నెట్టేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. చిన్న పిల్లల కళ్లముందే వాళ్ల తల్లిదండ్రులు పెట్రోల్ పోసుకుంటే.. వేదశ్రీ అనే చిన్న పాప ఆ బాధను చెప్తుంటే మనసున్న ప్రతి ఒక్కరిని ఆ సంఘటన కలిచివేసిందన్నారు. కస్తూరిబాయి అనే మహిళ చెప్పుల దుకాణాన్ని బుల్డోజర్‌తో తీసి పారవేయటం అనేది మానవత్వం ఉన్న సర్కారు చేయాల్సిన పనేనా? అని ప్రశ్నించారు. సామాన్లు తీసుకుంటా అంటే కనీసం గర్భిణిలకు కూడా సమయం ఇవ్వారా? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒక్కటే అడుగుతున్న. ఈ ప్రభుత్వా నికి కనీసం మానవత్వం లేదా? అని సూటిగా నిలదీశారు. హైడ్రా బాధితులకు ఎవరికి ఏ ఇబ్బంది ఉన్నా తెలంగాణ భవన్‌కు రండి. న్యాయపరంగా, మీకు మేము అండగా నిలుస్తం. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, లీగల్ సెల్ మీకు పూర్తి అండగా నిలుస్తుందని హైడ్రా బాధితులకు భరోసా నిచ్చారు. లక్షలు వెచ్చించి రిజిస్ట్రేషన్లు చేయించుకున్న వారి గతేంటని అన్నారు. ప్రభుత్వానికి ఆదాయం కూడా వచ్చిందన్నారు. దీనికి సిఎం సమాధానం చెప్పాలన్నారు. అనుమతులు ఇచ్చిన అధికారులను వదిలి ప్రజలమీద పడడం సబబు కాదన్నారు.

# కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాల్సిందే

జమ్మూ,సెప్టెంబర్ 25,(జర్నలిస్ట్ వార్త):
ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత జమ్మూ కశ్మీరుకు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రతిపత్తిని కల్పించని పక్షంలో పార్లమెంట్‌లో ఇండియా కూటమి తన పూర్తి బలాన్ని ప్రదర్శించడమేగాక ఆందోళన చేపడతుందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రకటించారు. బుధవారం నాడిక్కడ పార్టీ అభ్యర్థుల తరపున ఒక న్నికల ప్రచార సభలో రాహుల్ ప్రసంగిస్తూ 2019లో ఇదివరకటి రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించిన సమయంలో జమ్మూ కశ్మీరు ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. జమ్మూ కశ్మీరుకు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించాలన్న తన డిమాండును ఆయన పునరుద్ఘాటిస్తూ రాష్ట్ర హోదాను లాగేసుకుని ఒక రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చడం భారతదేశ చరిత్రలో ఎన్నడూ సంభవించలేదని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర హోదాను కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించని పక్షంలో పార్లమెంట్ ఉభయ సభలలో తమ ఇండియా కూటమి పూర్తి బలాన్ని ఉపయోగిస్తుందని, అవసరమైతే రోడ్లపైకి వస్తామని ఆయన హామీ ఇచ్చారు. లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా బయటి వ్యక్తులకు లబ్ధి చేకూర్చేందుకే జమ్మూ కశ్మీరు నుంచి రాష్ట్ర హోదాను లాగివేశారని ఆయన ఆరోపించారు. లెఫ్టినెంట్ గవర్నర్ ఉన్నంత వరకు బయటి వ్యక్తులు లబ్ధి పొందుతారని, స్థానికులను పక్కనపెడతారని రాహుల్ వ్యాఖ్యానించారు. జమ్మూ కశ్మీరును స్థానికులకు బదులుగా బయటి వ్యక్తులు నడిపించాలన్నది కేంద్రంలోని బిజెపి ఆలోచనగా ఆయన అభివర్ణించారు. రాష్ట్ర హోదా పునరుద్ధరణ మీ హక్కు. మీ భవిష్యతు..అది లేకుండా జమ్మూ కశ్మీరు అభివృద్ధి సాధించలేదు అని రాహుల్ తెలిపారు. దేశంలోని మిగిలిన ప్రాంతాలలో చిన్న, మధ్యతరహా వ్యాపారాలపై ఒక క్రమపద్ధతిలో దాడి జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వం అంబానీ, అదానీల కోసం పనిచేస్తోందని, వారికి మార్గాన్ని సుగమం చేసేందుకు జిఎస్‌టి, పెద్ద నోట్ల రద్దును ఆయుధాలుగా కేంద్రం ఉపయోగించిందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని మేక్ ఇన్ అదానీ కార్యక్రమంగా ఆయన
అభివర్ణించారు. ఈ విధానం కింద అన్ని కాంట్రాక్టులను అదానీ కంపెనీకి కట్టబెడుతున్నారని రాహుల్ ఆరోపించారు. జమ్మూ కశీరుకు కేంద్ర స్థానమైన జమ్మూ వెన్నెముకను బిజెపి ప్రభుత్వం, లెఫ్టినెంట్ గవర్నర్ విరగ్గొడుతున్నారని ఆయన ఆరోపించారు.

# సిఎం రేవంత్‌రెడ్డి ఒక్క మాటా నిలబెట్టుకోలేదు:ఈటల

హైదరాబాద్, సెప్టెంబర్ 25 ప్రజావినికిడి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఒక్క మాటా నిలబెట్టుకోలేదని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపి ఈటల రాజేందర్ విమర్శించారు. ఆయన టిపిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సర్పంచ్‌లకు న్యాయం చేస్తానని చెప్పి ఇప్పుడు సిఎం అయ్యాక వారికి అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు బుధవారం జరిగాయి. ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన ఈటల రాజేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచులు, గ్రామ పంచాయతీలను కేసీఆర్ ప్రభుత్వం విస్మరిస్తుందని రేవంత్ రెడ్డీ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు మాట్లాడారని, బిల్లులు రాక 60 మంది సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్నారని అప్పుడు రేవంత్ అన్నారని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేవంత్ అనాడు మాట్లాడిన ఒక్క మాట కూడా అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.



సర్పంచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఆయనని పలకరించిన నాథుడే లేదని వాపోయారు. అడ్డదారులు తొక్కి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న సర్పంచ్‌ల బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. దసరాలోపు పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ చేయాలని ఈటల డిమాండ్ చేశారు. లేకుంటే మిమ్మల్ని ఎక్కడికి అక్కడ అడ్డుకునేందుకు సర్పంచ్‌లు సిద్దంగా ఉన్నారని హెచ్చరించారు. సర్పంచ్‌ల ఆందోళనకు బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, సర్పంచ్ ల పదవి కాలం పూర్తయ్యి ఏడు నెలలు దాటినా ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. పాలక మండలి లేక గ్రామాల్లో చెత్త పేరుకుపోతోందని, రేవంత్ గ్రామాలను వల్లకాడుగా మార్చారని ఆరోపించారు. వెంటనే రిజర్వేషన్లు ప్రకటించి సర్పంచ్ ఎన్నికలు జరపాలని కోరారు.

# దసరా నాటికి ఇందిరమ్మ కమిటీలు

(మొదటి పేజి తరువాయి)
ప్రధానమంత్రి ఆవాస్ యోజన నుంచి ఇతర రాష్ట్రాలు లక్షల సంఖ్యలో గృహాలు మంజూరు చేయించుకుంటే ఈ విషయంలో తెలంగాణ వెనుకబడి ఉందని, ఈ దఫా కేంద్రం మంజూరు చేసే గృహాల్లో గరిష్ట సంఖ్యలో రాష్ట్రానికి ఇళ్లు సాధించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పీఎంఏవై కింద రావల్సిన బకాయిలు రాబట్టాలని సీఎం సూచించారు. కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సమాచారం వెంటనే ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో డాటాను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సీఎం అన్నారు. పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తే ఇంజినీరింగ్ సిబ్బంది సమస్య ఎదురయ్యే పరిస్థితి ఉంటుందని అధికారులు తెలపగా... అవసరమైతే ఔట్‌సోర్సింగ్ పద్ధతిన నియామకాలు చేపట్టాలని ముఖ్యమంత్రి అన్నారు. రాజీవ్ స్వగృహలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లు, ఇళ్లు వేలం వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఏళ్ల తరబడి వృథాగా ఉంచడం సరికాదని, వెంటనే వేలానికి రంగం సిద్ధం చేయాలన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తయినా వాటిని ఎందుకు అప్పగించలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అర్హులకు ఆ ఇళ్లను అప్పగించాలన్నారు. హైదరాబాద్ నగరంలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లకు మౌలిక వసతులు కల్పించి, వాటికి అర్హులైన లబ్దిదారులకు అప్పగించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్, తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ ఎండీ వి.పి.గౌతమ్, ఇతర అధికారులు పాల్గొన్నారు

# మూసీనది అభివృద్ధి ప్రాజెక్టులో కీలక ముందడుగు

(మొదటి పేజి తరువాయి) రెవెన్యూ అధికారులు నదిగర్భంలో, బఫర్‌జోన్‌లో 10,200 నిర్మాణాలను గుర్తించారు. వాటిలో ఎవరెవరు ఉన్నారో గుర్తించేందుకు బుధవారం నుంచి జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే మూసీ ఆక్రమణలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆక్రమణలను తొలగించేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించినట్లు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ దాన కిషోర్ తెలిపారు. ఇదే విషయమైన బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మూసీ సుందరీకరణలో భాగంగా మూసీలో ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన దాదాపు 1,600 నిర్మాణాలను సర్వే ద్వారా గుర్తించినట్లు తెలిపారు. ఈ నిర్మాణాలను తొలగించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అయితే, ఇందుకోసం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఒక కార్యాచరణను రూపొందించినట్లు దాన కిషోర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్క నిర్వాసితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను మంజూరు చేసి పునరావాసం కల్పిస్తామని ప్రకటించారు.దాదాపు 15 వేల డబుల్ బెడ్ రూం ఇళ్లను మూసీ రివర్ బెడ్, బఫర్ జోన్‌లో నివసిస్తున్న కుటుంబాల పునరావాసానికై రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని దాన కిషోర్ తెలిపారు. రివర్ బెడ్లో ఉన్న నిర్మాణాలకు సంబంధించి పునరావాస కార్యాచరణకై సంబంధిత జిల్లా కలెక్టర్లకు మార్గదర్శకాలు రూపొందించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించి పునరావసం కల్పించిన తర్వాతనే ఈ నిర్మాణాల తొలగింపు కార్యక్రమం ప్రారంభమవుతోందన్నారు. ఫర్ జోన్‌కు సంబంధించి భూ సేకరణ, పునరావాస చట్టం ప్రకారం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని దాన కిషోర్ తెలిపారు. ప్రభుత్వ అనుమతి వచ్చిన తరువాత చట్ట ప్రకారం నష్ట పరిహారం ఇస్తామన్నారు. ఆ తరువాత మాత్రమే భూసేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని దాన కిషోర్ తెలిపారు. మూసీ పరిధిలోని నిర్వాసితులు అనవసరమైన అపోహలకు లోను కావొద్దని, అర్హులందరికీ పునరావాసం కల్పించడం జరుగుతుందన్నారు.

# రానున్న నాలుగేళ్లలో 12 లక్షల ఎకరాలకు నీరు

మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 25 ప్రజావినికిడి: 'పాలమూరు-రంగారెడ్డి' తమకు అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పాలమూరు జిల్లాలో ఉన్న అన్ని ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేస్తామన్నారు.ఈ శాసనసభ కాలంలోనే పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిచేసి 12 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మిగిలిన నెట్టెంపాడు, కల్వకుర్తి, భీమ తదితర ఎత్తిపోతలు, ప్రాజెక్టుల పనులను పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు.కిష్టారంలోని ఉదండాపూర్ జలాశయం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రూ.27,500 కోట్లు ఖర్చు చేసి ఎకరాకు కూడా నీరివ్వలేదన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను కూడా భారాస ప్రభుత్వం పూర్తి చేయలేదని విమర్శించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని ప్రాజెక్టులూ పూర్తి చేస్తామన్నారు. ఉదండాపూర్ నిర్వాసితులకు రూ.45 కోట్లు విడుదల చేశామన్నారు. అనంతరం గట్టు ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను మంత్రులు పరిశీలించారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. గట్టు, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ కు అధిక ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేస్తామని, గత ప్రభుత్వం పాలమూరు, రంగారెడ్డికి నీటి కేటాయింపులు చేయలేదని మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డికి రూ. 27500 కోట్లు కేటాయించామని ఉత్తమ్ పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నీటిపారుదల, ఆర్థిక శాఖల అధికారులతో కలిసి బుధవారం సందర్శించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలను వేగవంతం గా పూర్తి చేసేందుకు అక్కడికక్కడే పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సంవత్సరంలోనే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులు పూర్తి చేస్తామని ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనుల్లో భాగంగా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ వద్ద నిర్మించిన అంజనగిరి రిజర్వాయర్ ను మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఛైర్మన్ చిన్నారెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, డాక్డర్ రాజేష్ రెడ్డి, కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు.

# హైడ్రాకు మరింత బలగం 169మందిని కేటయిస్తూ ఉత్తర్వులు

హైదరాబాద్, సెప్టెంబర్ 25 ప్రజావినికిడి:చెరువులు, నాలాల పరిరక్షణెళి ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రాకు సిబ్బందిని కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 169 మందిని హైడ్రా కోసం కేటాయించింది. ఇందులో సీఐ, ఎస్ఐ స్థాయి అధికారులు కూడా ఉన్నారు. హైడ్రా బుల్డోజర్లు మూసీ వైపు దూసుకెళ్లనున్నాయి. ఈ వారాంతంలో మూసీ ఆక్రమణల కూల్చివేతలపై హైడ్రా ఫోకస్ పెట్టింది. శని, ఆదివారాల్లో భారీగా మూసీ ఆక్రమణలను కూల్చివేయనున్నట్టు తెలుస్తోంది. ఆ రెండు రోజుల్లో కూల్చివేత లు పూర్తి చేసేలా హైడ్రా టార్గెట్ నిర్దేశిరచుకుంది. డే అండ్ నైట్ కూల్చివేతలు చేసేలా హైడ్రాకు అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేశారు. గోల్నాక, చాదర్‌ఘాట్, మూసారంబాగ్.. మూసి ఆక్రమణల కూల్చివేతలకు రంగం సిద్ధమైంది. ఈ క్రమంలో 1,350 మందికి హైడ్రా నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో ఇళ్లను హైడ్రా మార్క్ చేసింది. కాగా మూసీ నివాసితుల కోసం ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించింది. బుధవారం మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల పరిధిలో మూసీ నివాసితుల ప్రాంతాలకు కలెక్టర్లు వెళ్లనున్నారు. మూసీ ఆక్రమణల వివరాల సేకరణను రెవెన్యూ, హైడ్రా అధికారులు ప్రారంభించారు. వారం రోజుల్లో ప్రజలను ఒప్పించి ఇళ్లను ఖాళీ చేయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

## అస్సాం ముఖ్యమంత్రి ని కలిసిన కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయి కోటి పవన్ కుమార్..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
బుధవారంరోజు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ని మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్..

## ఉద్యోగుల బదిలీలు చేపట్టాలి..




ప్రజావినికిడి, (నాంపల్లి):
ఉద్యోగుల అంతర్రాష్ట్ర బదిలీలు త్వరగా చేపట్టేలా తెలంగాణ, ఆంధ్ర ప్రభుత్వాలను కోరాలని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం హుస్సేనీ (ముజీబ్)కి ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు. బుధవారం తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో వారు డాక్టర్ ముజీబ్ ని కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ, ఇరు రాష్ట్రాలు ఉద్యోగుల అంతర్రాష్ట్ర బదిలీలకు అంగీకరించాయని, తెలంగాణ ఉద్యోగులు తెలంగాణకు వస్తారని, అలాగే ఆంధ్ర ప్రాంత ఉద్యోగులు వారి రాష్ట్రానికి వెళ్తారని ఎవ్వరు కూడా ఆందోళన చెందకూడదని అన్నారు.

## ఉదండాపూర్ రిజర్వాయర్ పనుల పురోగతిని పరిశీలించిన రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు..



ప్రజావినికిడి,(షాద్ నగర్):మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పరిధిలోని ఉదండాపూర్ రిజర్వాయర్ పనుల పురోగతిని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావ నాగర్ కర్నూల్ ఎంపిమల్లు రవి,ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి,తో పాటు సహచర ఎమ్మెల్యేలు అనిరుధ్ రెడ్డి, జి.మధుసూదన్ రెడ్డి , శ్రీహరి ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి పరిశీలించినషాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## తెలంగాణలో 14 జిల్లాలకు రెండ్రోజుల పాటు ఎల్లో అలర్ట్

హైదరాబాద్, సెప్టెంబర్ 25 ప్రజావినికిడి:
తెలంగాణలో భారీ వర్షాలు కురియనున్నాయి. ఈ మేరకు రాష్ట్రంలోని 14 జిల్లాలకు రెండ్రోజుల పాటు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది వాతావరణ కేంద్రం. బుధవారం, గురువారం ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని ప్రకటించింది. వాగులు, వంకలు పొంగే అవకాశ, ఉండటంతో జాగ్రత్తగా ఉండాలని సూచించింది. పశ్చిమ %-% మధ్య బంగాళాఖాతం, అలాగే దాని వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బుధవారం బలహీనపడడం వల్ల రెండు రోజులపాటు తెలంగాణలో భారీ వర్షాలు కురవనున్నాయి. బుధవారం.. అదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, సిరిసిల్ల, భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, జనగాం, నిజామాబాద్, కామారెడ్డి, నిజామాబాద్, . హైదరాబాద్ నగరంలో కూడా రెండు రోజులపాటు ఓ మోస్తరు వర్షాలు కురవనున్నాయని వెల్లడించింది.

## పెళ్లి సంబంధాలు చూడటం మా బాధ్యత



ప్రజావినికిడి, (ముషీరాబాద్): ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు పెళ్లి సంబంధాలు చూడడానికి ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న తరుణంలో ఆల్ ఇండియన్ మ్యారేజ్ బ్యూరోస్ మీ వెంబడి ఉండి సహకరిస్తుందని వ్యవస్థాపక అధ్యక్షులు బీఎం.అర్జునరావు అన్నారు. బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆల్ ఇండియన్ మ్యారేజ్ బ్యూరోస్ జాయింట్ యాక్షన్ కమిటీ రెండవ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి మ్యారేజ్ బ్యూరోస్ అధ్యక్ష,కార్యదర్శులు, సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అర్జున్ రావు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికి ఈ మ్యారేజ్ బ్యూరోలో మంచి సంబంధాలు చూడడమే కాకుండా వారి భవిష్యత్కు పెద్ద పీట వేయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా ఇప్పటి వరకు తమ జేఏసీలో 40 సంఘాల వారు మద్దతు తెలిపారన్నారు. అక్టోబర్ 29న రాజమండ్రిలో పెద్ద ఎత్తున సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అమ్మాయి, అబ్బాయిల ఫోటోలను ఎవరికి పడితే వారికి ఇవ్వకూడదని,కొంత మంది మోసాలు చేస్తున్నారన్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వివిద మ్యారేజ్ బ్యూరోల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ లో తల్లి కూతురు అదృశ్యం..

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు..





ప్రజావినికిడి, (శంషాబాద్):సెప్టెంబర్ 25, రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బుర్జుగడ్డ తాండలో ఈనెల 20న సాయత్రం 5 గంటలకు జెరూపాటి భాగ్యశ్రీ భర్త రవి,వయస్సు: 24 సంవత్సరాలు,గృహిణి తన కుమార్తె అగు శ్రీనిది,తండ్రి రవి, వయస్సు 03 సంవత్సరాలు ని తీసుకొని ఫిర్యాదుదారునికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయిందని ఇప్పటివరకు తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఫిర్యాదుదారుడు అతని కుటుంబ సభ్యులు అతని భార్య,కుమార్తె కోసం చుట్టుపక్కల అలాగే బంధువుల ఇళ్లలో వెతికారు. కానీ వారి జాడ లేదు. తప్పిపోయిన మహిళ ఎత్తు: 5.5 "అడుగులు, రంగు: అందంగా ఎరుపు రంగు దుస్తులు ధరించి తెలుగు మాట్లాడుతుంది. ఆమె కుమార్తె శ్రీనిది, వయస్సు (03) సంవత్సరాలు,ఎత్తు: 4.0" అడుగులు, రంగు: తెలుపు,పింక్ కలర్ దుస్తులు ధరించినది,గతం లో రెండు నెలల క్రితం కూడా ఫిర్యాదుదారుడి భార్య అగు భాగ్యశ్రీ తన కుమార్తెతో కలిసి ఎవరికి చెప్పకుండా తన ఇంటి నుండి వెళ్లిపోయిందని అప్పుడు ఫిర్యాదుదారుడు పి. యస్.నందు పిర్యాదు చేయగా అప్పుడు పి. యస్.నందు క్రైమ్ నం. 456/2024 యూ/ హెచ్ ఉమెన్, గర్ల్ మిస్సింగ్ కేసు నమోదు చేసిన తర్వాత పోలీసులు తప్పిపోయిన అతని భార్య జెరూపాటి భాగ్యశ్రీ కూతురు ని ఫిర్యాదుదారునికి అప్పజెప్పారు. ఇప్పటి వరకు ఫిర్యాదుదారుడు తన భార్య, కుమార్తె కోసం వెతుకుతూ పీఎస్కు వచ్చి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునామని సిఐ నరేందర్ రెడ్డి తెలిపారు.

## ఎస్.జె.పీ.ఐ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా జటావత్ నరేష్ నాయక్..




ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా జటావత్ నరేష్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కేవీ గౌడ్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కేవీ గౌడ్ మాట్లాడుతూ,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ జాతీయ అధ్యక్షులు చామకూర రాజు ఆదేశాల మేరకు జటావత్ నరేష్ నాయక్ ను తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించడం జరిగిందని తెలిపారు. నూతనంగా నియమితులైన జటావత్ నరేష్ నాయక్ మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతులు, కార్మికులు,కర్షకులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని,ఆయా సమస్యలను అధికారులు,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి పాటుపడతానని అన్నారు. తనను పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించినందుకు పార్టీ జాతీయ అధ్యక్షులు చామకూర రాజు,తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కేవీ గౌడ్, జాతీయ అధికార ప్రతినిధి వేముల కొండల్ గౌడ్ తదితరులకు జటావత్ నరేష్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## భారతీయ జనతా పార్టీతో... మమేకమవ్వండి...

**8800002024.కి మిస్డ్ కాల్ ఇవ్వండి..**

**భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ నాయకురాలు పద్మా రెడ్డి..!!**



ప్రజావినికిడి,(నాగోల్):
8800002024.కిమిస్డ్ కాల్ ఇవ్వండి.. భారతీయ జనతా పార్టీరంగారెడ్డి జిల్లా అర్బన్ నాయకురాలు పద్మా రెడ్డి మాట్లాడుతూ,బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆమె కోరారు. వికసిత భారత్ లక్ష్యంలో భాగంగా నేటి యువత మహిళలు అధిక సంఖ్యలో భారతీయ జనతా పార్టీ లో సభ్యత్వం నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. అదేవిధంగా నేడు ప్రపంచ దేశాలు సైతం భారత్ ని విశ్వ గురువుగా కీర్తింపచుస్తుందన్నారు. ఈ ఖ్యాతిలో భారత దేశ నారీ వందన్ మహిళలు యువత స్టార్టపులు స్వయం ఉపాధిలో దేశం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుంది అన్నారు.?

## నిషేధిత పాన్ గుట్కా మసాలాలు అమ్మితే కఠిన చర్యలు..

ఏసిపి శ్రీనివాసరావు.. -పట్టణంలో పోలీసుల విస్తృత తనిఖీలు..

కిరాణా షాపులు,పాన్ డబ్బాలు,బెల్ట్ షాపులు,లాడ్జిల్లో కొనసాగిన డ్రైవ్

గుట్కా విక్రయిస్తున్న మూడు షాపులపై అలాగే మూడు బెల్ట్ షాప్ లపై కేసులు నమోదు..



ప్రజావినికిడి,(కొత్తూరు):
ఎవరైనా ప్రభుత్వ నిషేధిత పాన్ గుట్కా మసాలాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఏసిపి శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం కొత్తూరు మున్సిపాలిటీలోని సీఐ నరసింహారావు ఆధ్వర్యంలో కిరాణా షాపులు,పాన్ డబ్బాలు,బెల్ట్ షాపులు,ఓయో రూములలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి విస్తృత తనిఖీలు చేపట్టారు. పోలీసులు కిరాణా షాపులో తనిఖీ చెయ్యగా గుట్కా విక్రయిస్తున్న మూడు షాపులపై,అక్రమంగా మద్యం అమ్ముతున్న మూడు బెల్ట్ షాప్ లపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ,ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ శ్రీనివాసరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ సిఐ, కొత్తూరు ఎస్సై జి.శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శంషీర్బాగ్ బస్తి లో చింతల సభ్యత్వ నమోదు కార్యక్రమం...

### 102 మందికి భాజపా సభ్యత్వం చేర్పించిన చింతల..



ప్రజావినికిడి,(హిమాయత్ నగర్): సెప్టెంబర్ 25, ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని హిమాయత్ నగర్ డివిజన్ పరిధిలోని శంషీర్బాగ్ బస్తి,బూత్ నెంబర్ 01లో బుధవారం ఇంటింటికి వెళ్లి ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా 102 మందిని బాగా సభ్యులుగా చింతల చేర్పించారు. అనంతరం చింతల మాట్లాడుతూ, ప్రధానమంత్రి సభ్యత్వ నమోదులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలనకు, కేంద్ర ప్రభుత్వ పథకాలకు ప్రజలు ఆకర్షితులై,బిజెపి సభ్యత్వం వైపు అన్నట్టుగా విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాపు బాటలో సత్య శోధన పాదయాత్ర

### పోస్టర్ నీ ఆవిష్కరించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త..



ప్రజావినికిడి,(నాగోల్):
నాగోల్ లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా బాపు బాటలో సత్య శోధన పాదయాత్ర పోస్టర్ నీ ఆవిష్కరించిన టి పి పి సిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 100 రోజుల పాటు 1000 కిలో మీటర్ల మేర గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన ప్రతిష్ట న్ ఆధ్వర్యంలో పాదయాత్ర సాగుతుంది అని ఆయన అన్నారు. జోగులాంబ దేవాలయం ఆలంపూర్ నుండి ఉమా మహేశ్వర దేవాలయం అచ్చంపేట వరకు కొనసాగుతుంది అని ఆయన అన్నారు. ఈ పాదయాత్రలో అందరూ పాల్గొనాలని ఉప్పల శ్రీనివాస్ గుప్త పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బడే సబ్,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన
# రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..

**రెండు కోట్ల 86 లక్షల రూపాయల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టిన**

**వై.ఎస్.ఆర్.కాలనీలో 12 లక్షలతో ఓపెన్ జిమ్.**

**50 లక్షల వ్యయంతో**

**గోల్డెన్ టెంపుల్ టు వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం:**

**34 లక్షలతో ఎంప్లాయిస్ కాలనీలో గల కమ్యూనిటీ హాల్ ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణ పనులు:**

**42 లక్షలతో నూతన క్రేన్ కొనుగోలు చేసి ప్రారంభించారు.**

**ఒక కోటి వ్యయంతో వట్టినాగులపల్లిలో రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన..**



ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): సెప్టెంబర్ 25, రాజేంద్రనగర్ నియోజకవర్గంమణికొండ మున్సిపల్ పరిధిలో రెండు కోట్ల 86 లక్షల రూపాయల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపనలు చేశారు.వైయస్సార్ కాలనీలో 12 లక్షలతో ఓపెన్ జిమ్,రూ:50 లక్షల అంచనా వ్యయంతోగోల్డెన్ టెంపుల్ టు వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం,రూ.34 లక్షల అంచనా తో ఎంప్లాయిస్ కాలనీలో గల కమ్యూనిటీ హాల్ ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణ పనులకు,రూ.42 లక్షల తో కొనుగోలు




చేసిన నూతన క్రేన్ ఆయన ప్రారంభించారు. ఒక కోటి అంచనావేయంతో వట్టినాగులపల్లి లో డంపింగ్ యార్డ్ వద్ద కంపోస్ట్ షెడ్డు సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన శంకుస్థాపన చేశారు. అన్ని



కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ వైస్ చైర్మన్ నరేందర్ కమిషనర్ వార్డుల కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీలో వైద్య శిబిరం ఏర్పాటు..

## జూనియర్ కాలేజీ విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన..

**● డాక్టర్ వి.విజయలక్ష్మి , డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ● నరేందర్ , మున్సిపల్ చైర్మన్.. ● సి.వెంకన్న , మున్సిపల్ కమిషనర్..**

ప్రజావినికిడి,(షాద్ నగర్):బుధవారం రోజు షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మున్సిపల్ కమిషనర్ సి వెంకన్న గారు నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా షాద్నగర్ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్,హాజరై, స్వచ్ఛతాహిసేవా కార్యక్రమమును ప్రారంభించారు. షాద్నగర్ శాసనసభ్యులు మాట్లాడుతూ,మన కాలేజీ చుట్టూ,కాలేజీ లోపల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన కనీస ధర్మం అని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులందరూ స్వచ్ఛందంగా కాలేజీలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి, సమాజానికి ఆదర్శంగా నిలబడాలని తెలియజేశారు.తదుపరి జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి మున్సిపల్ చైర్మన్ నరేందర్ హాజరై, విద్యార్థులందరూ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా కాలేజీ పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవడమే కాకుండా,మీ ఇండ్లలో ఇంటి చుట్టుప్రక్కల కూడా పరిశుభ్రతగా ఉంచుకోవాలని ఇలా పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ,




వర్షాకాలంలో వచ్చే వ్యాధుల బారిన పడకుండా ఉండగలుగుతామని మీరు మీ తల్లిదండ్రులకు తెలియజేయాలని చెప్పారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ విజయలక్ష్మి కాలేజీ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి,సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన గురించి మరియు పోషకాహారం గురించి విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ, మున్సిపల్ సిబ్బంది ఈ ఒక్కరోజు మీ కాలేజీకి పరిశుభ్రంగా చేయగలరు కానీ,మీ విద్యార్థులు తలుచుకుంటే ప్రతిరోజు కూడా కాలేజీ నీ శుభ్రంగా ఉంచుకోగలుగుతారు అని తెలియజేశారు. తదుపరి హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం యొక్క ప్రతిజ్ఞ విద్యార్థుల అందరి చేత చేయించారు. కాలేజీలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరంలో మున్సిపల్ సిబ్బందికి అలాగే జూనియర్ కాలేజీ విద్యార్థి నీ, విద్యార్థులకు మొత్తం 113 మందికి పరీక్షలు నిర్వహించివారికి కావలసిన మందులను వైద్య సిబ్బంది అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్,మున్సిపల్ కమిషనర్ వెంకన్న డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సర్వేశ్వర్ రెడ్డి,డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు, ఫార్మసిస్టు ఉదయ్ కుమార్,ఏఎన్ఎం మంజుల,ఆశాలు పుష్ప,షకీలా మరియు కాలేజీ బోధన సిబ్బంది మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రణాళికా బద్ధంగా హిందూ ధర్మాన్ని కించపరిచే ప్రయత్నం

**● కుట్రపూరితంగానే క్రైస్తవున్ని టిటిడి చైర్మన్ చేశారు ● శ్రీశైలంలో కూడా అన్యమతస్తుల ప్రాధాన్యత పెరిగిపోతుంది**

**● మన ధర్మం కోసం హిందువులంతా జాగ్రతం కావాలి ● విశ్వహిందూ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రముఖ్ బండారు రమేష్**

**● షాద్ నగర్ లో మాజీ సీఎం వైఎస్ జగన్ దిష్టిబొమ్మ దగ్ధం**

ప్రజావినికిడి,(షాద్ నగర్): ఒక ప్రణాళిక బద్ధంగా హిందూ ధర్మాన్ని కించపరిచి,భక్తుల మనోభావాలు దెబ్బతీయడానికి కుట్ర జరిగిందని విశ్వహిందూ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రముఖ్ బండారు రమేశ్ మండి పడ్డారు. తిరుమల లడ్డూను అపవిత్రం చేయడాన్ని నిరసిస్తూ బుధవారం విశ్వహిందూ పరిషత్ (విహెచ్ పి) ఆధ్వర్యంలో పలు హిందూ ధార్మిక సంస్థల నేతృత్వంలో షాద్ నగర్ పట్టణంలో భారీ ర్యాలీతో పాటు ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.అనంతరం పట్టణ ముఖ్య కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా విహెచ్ పీ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రముఖ్ బండారు రమేష్ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన తిరుమలలో జంతువుల కొవ్వును లడ్డు ప్రసాదాలలో కలపడం హేయమైనా చర్య అన్నారు. అసలు ఇతర మతస్తులను టిటిడి పరిపాలన విభాగంలోకి తీసుకున్నప్పుడే హిందూ ధర్మానికి అన్యాయం




జరిగిందన్నారు. కావాలనే కుట్ర పూరితంగా క్రైస్తవులను టిటిడి చైర్మన్ గా నియమించడం జరిగిందన్నారు.అంతే కాకుండా తిరుమలలోని చంద్రగిరి వద్ద ఒక ఇస్లామిక్ యూనివర్సిటీని నెలకొల్పబోతున్నారని అన్నారు.శ్రీశైలంలో కూడా అన్యమతస్తుల ప్రాధాన్యత పెరిగిపోయిందని మండిపడ్డారు. అక్కడ ఉండే స్థానిక దుకాణాలు కూడా అన్యమతస్తుల ఆధీనంలో ఉన్నాయన్నారు. శ్రీశైలం చుట్టుముట్టు చర్చిలు వెలుస్తున్నాయని హిందువులంతా జాగృతం కావాలని పిలుపునిచ్చారు.షాద్ నగర్ లో హిందువులంతా ఏకమై ఐకమత్యంతో హిందూ ధర్మం కోసం ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు.దేశంలో ఉన్న ప్రతి ఒక్క హిందువు తన ధర్మాన్ని కాపాడుకోవడానికి జాగృతం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకులు అందె బాబయ్య మాట్లడుతూ,తిరుపతి లడ్డు తయారీలో జంతు కొవ్వుతో చేసిన పదార్థాలను వాడిన వారిని,సంబంధించిన కాంట్రాక్టర్ పై,అప్పట్లో టిటిడి చైర్మన్ గా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హిందూ ధర్మం కోసం ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. హిందు వాహిని నేత చెట్ల వెంకటేష్ మాట్లాడుతూ, అత్యంత బాధాకరం ఈ సంఘటన అని దోషులను వెంటనే శిక్షించి కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కమ్మరి భూపాల్ చారి, బెజుగం రమేష్, ప్రదేశ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మపల్లి దేవాలయంలో స్వచ్ఛత -సేవా

**కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..**

**మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్..**





ప్రజావినికిడి (శంషాబాద్):సెప్టెంబర్ 25 :అమ్మపల్లి దేవాలయంలో స్వచ్ఛత -సేవా కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నరు?డ గ్రామ పరిధిలో అమ్మపల్లి దేవాలయం వద్ద ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛత- సేవా పచ్చదనం - పరిశుభ్రత పై అవగహన కల్పించే కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జెండా ఊపి రాలి ప్రారంభించి విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని సూచించారు.మన ఇంటి ఆవరణతో చుట్టుపక్కల కూడా శుభ్రం చేసుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందని అన్నారు. అదేవిధంగా స్వచ్ఛదనం పాటిస్తూనే వనోత్సవంలో ప్రతి ఒక్కరూ బాగాస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో,జిల్లా మండల్ అధికారులు వివిధ గ్రామాలకు చెందిన మహిళ సంఘం మహిళలు స్థానిక పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు స్థానికులు పాల్గొన్నారు.

# ఏకాత్మతా మానవతా వాదాన్ని ప్రబోధించిన మహనీయుడు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ..

**పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా షాద్నగర్ బిజెపి కార్యాలయంలో ఎరుపాటు చేసిన కార్యక్రమం లో ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మరియు అందె బాబయ్య**

**రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రచారక్ గా ఎన్నో సేవలందిస్తూ అప్పటి శ్యామ ప్రసాద్ ముఖర్జీ స్థాపించిన భారతీయ జనసంఘ్ అధ్యక్షులుగా పనిచేసి అట్టడుగు వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ఆధ్యాత్మికతనే ఆలంబనగా మనిషి మనీషిగా ఎదుగడమే అనే సిద్ధాంతాన్ని బోధించిన పండిత్ దీన్దయాల్**

ప్రజావినికిడి,(షాద్ నగర్): నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,విదేశి విధానాలపై మన దేశం ఆధారపడకుండా స్వదేశీయ భావనలతో స్వావలంబన దిశగా సాగడమే నిజమైన అభివృద్ధి అని సూచించిన గొప్ప మార్గదర్శి అయిన పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి జయంతి సందర్భంగా వారికి ఇవే మా ఘన నివాళులు అని తెలియజేశారు. ఈ యొక్క జయంతి కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు భూపాల్ చారీ, ప్యాట




అశోక్ మల్చల మురళి,మఠం ఋషికేష్, చెట్ల వెంకటేష్,లక్ష్మీకాంత్ రెడ్డి,శ్యాంసుందర్, మల్చలం రమేష్, బాల్ రెడ్డి,రంగయ్య గౌడ్ రవి తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఏకాత్మతా మానవతా వాదాన్ని ప్రబోధించిన మహనీయుడు పండిత్ దీన్ దయాల్..




ప్రజావినికిడి,(షాద్ నగర్):పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా షాద్ నగర్ బిజెపి కార్యాలయంలో ఎరుపాటు చేసిన కార్యక్రమం లో ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అందె బాబయ్య రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రచారక్ గాఎన్నో సేవలందిస్తూ అప్పటి శ్యామ ప్రసాద్ ముఖర్జీ స్థాపించిన భారతీయ జనసంఘ్ అధ్యక్షులుగా పనిచేసి అట్టడుగు వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ఆధ్యాత్మికతనే ఆలంబనగా మనిషి మనీషిగా ఎదుగడమే అనే సిద్ధాంతాన్ని బోధించిన పండిత్ దీందయల్ ఉపాధ్యాయనెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,విదేశి విధానాలపై మన దేశం ఆధారపడకుండా స్వదేశీయ భావనలతో స్వావలంబన దిశగా సాగడమే నిజమైన అభివృద్ధి అని సూచించిన గొప్ప మార్గదర్శి అయిన పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి జయంతి సందర్భంగా వారికి ఇవే మా ఘన నివాళులు అని తెలియజేశారు.ఈ యొక్క జయంతి కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు భూపాల్ చారీ,ప్యాట అశోక్ మల్చల మురళి,మఠం ఋషికేష్,చెట్ల వెంకటేష్,లక్ష్మీకాంత్ రెడ్డి,శ్యాంసుందర్, మల్చలం రమేష్,బాల్ రెడ్డి,రంగయ్య గౌడ్ రవి తదితరులు పాల్గొన్నారు.

# పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ కు ఘన నివాళి...

ప్రజావినికిడి, (అంబర్పేట్): సెప్టెంబర్ 25,పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బీజేపీ నగర కార్యాలయలో జిల్లా బీజేపీఅధ్యక్షులు డాక్టర్ గౌతమ్‌రావు, మాజీ మంత్రి సీ. కృష్ణయాదవ్,మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మరియు బిజెపి నాయకులుతో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి అచ్చిని రమేష్ కలసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతారించిన బీజేపీ పార్టీకి పునాదులు వేసిన మహనీయుడు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని కొనియాడారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# గవర్నర్ దత్తత కాలనీలో అధికారుల పర్యటన...

## ఇందిరా గాంధీ వల్లనే ఇందిరానగర్ ఏర్పాటు...

**ఆమెపై అభిమానంతో ఇందిరానగర్ నామకరణం చేసిన**

**దివంగత కేంద్రమంత్రి వెంకటస్వామి, దివంగత మేయర్ శ్యామ్ రావు...**

**గవర్నర్ టీం కు పలు సూచనలు చేసి, ఇందిరానగర్ పుట్టు పూర్వోత్తరాలను వివరించిన**

**బిఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి తలారి శంకర్ దాస్..**

ప్రజావినికిడి, (ఖైరతాబాద్):

సెప్టెంబర్ 25, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఇందిరా నగర్ కాలనీ అనే బస్తిని దత్తతకు తీసుకున్న విషయం తెలిసిందే.ఇలా ఉండగా గవర్నర్ దత్తత కాలనీ ఇందిరా నగర్ కాలనీని గవర్నర్ టీం బుధవారం ఇందిరానగర్ లో పర్యటించి కాలనీకి అవసరమైన సౌకర్యాల వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్.పి ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్, ఖైరతాబాద్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తలారి శంకర్ దాస్ అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. గవర్నర్ దత్తత కాలనీ అయిన ఇందిరా నగర్ లో ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, శానిటేషన్ సౌకర్యాలపై




దృష్టి పెట్టాలని సూచించారు. ఇందిరానగర్ లో గురువారం తలపెట్టిన అధికారుల సమావేశానికి తలారి శంకర్ దాస్ పలు సూచనలు చేశారు. ఇదిలా ఉండగా గురువారం గవర్నర్ టీం, మున్సిపల్ అధికారులు సిబ్బంది పెద్ద ఎత్తున ఇందిరా నగర్ దత్తత కార్యక్రమం వివరాలను డిక్లేర్ తలారి శంకర్ దాస్ చేస్తారని చెప్పారు.ఇది ఇలా ఉండగా ఇందిరా నగర్ ఏర్పాటు ఆయన విధానం గురించి తలారి శంకర్ దాస్ గవర్నర్ టీంకు వివరించారు.గతంలో శ్రీమతి ఇందిరా గాంధీ సమాచారం శాఖ మంత్రిగా ఉన్నప్పుడు 1965 లో ఖైరతాబాద్ లోని ఈ ప్రాంతాన్ని అతిపెద్ద స్లం ఏరియాగా గుర్తించి, అప్పట్లో పెద్దలు దళిత నాయకులు గుడిసెల వెంకటస్వామి మరియు అప్పటి మేయర్ శ్యామ్ రావు ల కు సూచన చేసి ఇందిరా నగర్ కాలనీ నామకరణం చేసి శంకుస్థాపన చేయించినారు.ఈ వీకర్ సెక్షన్ కాలనీలో 18 బ్లాక్ లు ఉన్నాయని, ప్రతి బ్లాక్ లో 18 పోర్షన్లు ఉన్నాయని తలారి శంకర్ దాస్ వివరించారు. ఇందిరా నగర్ కాలనీకి గుడిసెల వెంకటస్వామిగా పేరుపొందిన దివంగత కేంద్ర మంత్రి వెంకటస్వామి వల్ల, అప్పటి మేయర్ శ్యామ్ రావు ఈ కాలనీ రూపకర్త అయిన ఇందిరాగాంధీ మీద అభిమానంతో ఈ కాలనీకి ఇందిరా నగర్ అని నామకరణం చేశారని తలారి శంకర్ దాస్ వివరించారు.

# కాళేశ్వరం డిపాజిట్ల వడ్డీలతో జల్సా ఖర్చులు



హైదరాబాద్, సెప్టెంబర్ 25 ప్రజావినికిడి:

కరో కరో జర జల్సా అన్నరీతిలో కాళేశ్వరం పేరుతో రుణాలు తెచ్చి వాటిని తిరిగి బ్యాంకుల్లోనే డిపాజిట్లు చేసి తద్వారా వచ్చిన వడ్డీలను నీటిపారుద ల శాఖలోని కొందరు అధికారులు జల్సాల ఖర్చులుకు వాడేసుకున్నారు .ఇందులో నీటిపారుదలశాఖకు కీలక స్థాయిలో పనిచేసి రిటైర్డ్ అయిన ఒక అధికారి పేరు బయటకు పొక్కిం ది.ఉత్తర తెలంగాణలో లక్షలాది ఎకరాలకు గోదావరి జలాలను అందించి వ్యవసాయరంగాన్ని సుసంపన్నం చేయాలన్న లక్షంతో చేపట్టిన కాళేశ్వరం ఎత్తిపోతల సాగు నీటిపథకం నిధుల వ్యయంలో ఆర్థిక క్రమశిక్షణ దారి తప్పింది. కాళేశ్వరం పథరం పనుల కోసం అవసరమైన నిధులను సేకరించేందకు కాళేశ్వరం కార్పొరేషన్ పేరుతో ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన నీటిపారుదల శాఖ అధికారులు దానికి నా బార్డు తదితర ఆర్థిక సంస్థల నుంచి పెద్దమొత్తాల్లో రుణాలు సేకరించారు. ఆ సేకరించిన నిధులను తిరిగి కొన్ని బ్యాంకుల్లో డిపాజిట్లు చేశారు. కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించకుండా జాప్యం చేసి తద్వారా డిపాజిట్లపై వచ్చిన వడ్డీని ఖర్చుల పేరుతో జల్సాలు చేశారు. ఈ భాగోతం అంతా కాళేశ్వరం ప్రాజెక్టు పై విచారణ చేస్తున్న జస్టిస్ పిసి ఘోష్ కమీషన్ ఎదుట బట్టబయలైంది.బుధవారం జరిగిన విచారణలో కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఆర్థిక స్థోమత, క్రమశిక్షణా వైఫల్యానికి ఎవరు బాధ్యత వహిస్తారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ అధికారులను ప్రశ్నించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు కాళేశ్వరం కార్పొరేషన్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకట అప్పారావు, చీఫ్ అకౌంట్ ఆఫీసర్ పద్మావతి, డైరెక్టర్ ఆఫ్ వరస్క్ అకౌంట్ చీఫ్ ఫణిభూషణ్ శర్మ హాజరయ్యారు. గతంలో దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా వారిని కమిషన్ ప్రశ్నించింది.కాళేశ్వరం ప్రాజెక్టుకు నిధుల సేకరణ, బిల్లుల చెల్లింపులు, సంబంధిత అంశాలపై ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్, కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు, సిబ్బంది, ఉద్యోగుల జీతాలు, చెల్లింపుల గురించి ఆరా తీశారు. కార్పొరేషన్ ద్వారా రుణాలు తీసుకొని బిల్లులు వెంటనే చెల్లించకుండా బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినట్లు చెప్పిన వెంకట అప్పారావు, వాటి ద్వారా వచ్చిన మొత్తాన్ని కార్పొరేషన్ నిర్వహణ కోసం వాడినట్లు తెలిపారు.అయితే కార్పొరేషన్ ఉద్యోగులకు జీతాలు ఎలా వచ్చాయని ప్రశ్నింగా , అందరూ ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్లపై వచ్చి కాళేశ్వరం కార్పొరేషన్‌ల పనిచేస్తున్న వారే అని ,వారికి జీతాలు వారి మాతృశాఖలే చెల్లిస్తున్నట్టు కమీషన్ ముందు వెల్లడించారు. కార్పొరేషన్ ట్రేడింగ్ బ్యాలెన్స్ అకౌంట్స్ ప్రతి సంవత్సరం చెక్ చేస్తారా, రుణాలు ఎవరి ఆదేశాల మేరకు తీసుకున్నారని కమిషన్ ప్రశ్నించింది.ప్రాజెక్టులో ఆర్థిక క్రమశిక్షణా వైఫల్యానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించింది. అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్ ఆదేశాలు, కార్పొరేషన్ బోర్డు ఆమోదం తర్వాత రుణాలు తీసుకున్నట్లు అధికారులు చెప్పారు. కాళేశ్వరం కార్పొరేషన్‌కు రుణాలు తీసుకున్న తర్వాత ఏమైనా ఆస్తులు వచ్చాయా అని జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ప్రస్తుతం కార్పొరేషన్‌కు ఎలాంటి ఆదాయం లేదని, ఆస్తులు రాలేదన్న అధికారులు, బిల్లుల చెల్లింపులు నిబంధనల ప్రకారమే జరిగాయని తెలిపారు. కాగ్ నివేదిక గురించి అకౌంట్స్ అధికారులను జస్టిస్ పీసీ ఘోష్ అడిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు బిల్లుల చెల్లింపు విషయంలో కాగ్ నివేదికతో అంగీకరిస్తారా అని ప్రశ్నించారు.ఆడిట్ రిపోర్ట్ ఆధారంగా కాగ్ నివేదిక ఇచ్చిందన్న అధికారులు, ఆర్థిక స్థోమత, క్రమశిక్షణా వైఫల్యం విషయంలో తాము స్పందించలేమని తెలిపారు. చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ పద్మావతి కమిషన్ అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా తెలియదు. గుర్తు లేదు అన్న సమాధానాలతో దాటవేశారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి..

## తెలంగాణ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఆరే మహేందర్..

ప్రజావినికిడి, (ముషీరాబాద్): సెప్టెంబర్ 25, తెలంగాణలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని తెలంగాణ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఆరే మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిక్కడపల్లి లో జరిగిన బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈ సందర్భంగా ఆర్ మహేందర్ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని అలాగే ముఖ్యమంత్రికి విన్నపిస్తూ,అదే విధంగా కాంగ్రెస్ పార్టీ మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో వారి మేనిఫెస్టోలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో స్థానిక సంస్థల్లో బీసీలకు 23 శాతం ఉన్న రిజర్వేషన్లను 42 శాతం కు పెంచుతామని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్యచే కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ప్రకటించారు.దానికి ధన్యవాదాలు తెలుపుతూ, జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా బీసీ కులగణన జరపాలని డిమాండ్ చేస్తూ, బీసీలకు మా పార్టీ అండగా ఉంటుందని పలు సందర్భాల్లో మాట్లాడుతూ బీసీలకు అండగా నిలుస్తానని పలు సందర్భాలలో అగ్ర నేత రాహుల్ గాంధీ మాట




ఇచ్చారని అన్నారు. వారి భరోసా యాత్రలో కూడా మాట ఇస్తూ వచ్చినప్పటికీ కాంగ్రెస్ గవర్నమెంట్ ఏమాత్రం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ముందుకు తీసుకు వెళ్లే పరిస్థితి లేదని, స్పష్టంగా కన్పిస్తుందని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో 42 శాతానికి పెంచి ఎన్నికల నిర్వహించాలని కోరుతూ అదేవిధంగా ప్రభుత్వం నియమించబోయే నామినేట్ పదవుల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని, ఇప్పుడు జరగబోయే మంత్రివర్గంలో 50 శాతం మంత్రి పదవులు బీసీలకు ఇవ్వాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని మరియు ముఖ్యమంత్రిని కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక రాష్ట్ర కో-ఆర్డినేటర్ దశరథం, రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగిటి నిఖిల్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి జంగిటి అఖిల్, ఉమ్మడి హైదరాబాద్ కన్వీనర్ రాజకుమార్, ప్రధాన కార్యదర్శి విజయ్ పాండు,శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కవిత కేసు విచారణ అక్టోబరు 4కు వాయిదా

న్యూఢిల్లీ, ప్రజావినికిడి:

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సీబీఐ దాఖలు చేసిన సప్లమెంటరీ చార్జిషీట్‌పై విచారణను రౌస్ అవెన్యూ కోర్టు మరోసారి వాయిదా వేసింది.



కవితతోపాటు మరో నలుగురిపై అభియోగాలు మోపుతూ సీబీఐ జూన్ 7న సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేసింది. జూలై 22న ఆ చార్జిషీట్‌ను కోర్టు పరిగణలోకి తీసుకుంది. దీనిపై ఇరుపక్షాల వాదనలు జరుగుతుండగా బుధవారం ప్రత్యేక న్యాయమూర్తి కావేరి భవేజా చార్జిషీట్ పై విచారణ నిర్వహించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోర్టు విచారణకు వర్చువల్‌గా హాజరయ్యారు. అయితే.. చార్జిషీట్‌లో పేజీలు సరిగా లేవని, కొన్ని పేజీల్లో అక్షరాలు స్పష్టంగా లేవని కవిత తరపు న్యాయవాది మోహిత్ రావు న్యాయమూర్తికి తెలిపారు. మోహిత్ రావుతో ఏకీభవించిన న్యాయమూర్తి.. చార్జిషీట్ ను సరైన పద్ధతిలో ఫైల్ చేసి కాపీని అందజేయాలని ఆదేశించారు. తదుపరి విచారణను అక్టోబరు 4కు వాయిదా వేస్తున్నట్టు న్యాయమూర్తి వెల్లడించారు

# ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో దద్దరిల్లిన అంబేద్కర్ వర్సిటీ

## జె.ఎన్.ఎఫ్.ఏ.యూ కి భూ కేటాయింపు ఆలోచనను విరమించుకోవాలంటూ అంబేద్కర్ వర్సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ నిరసన..

ప్రజావినికిడి,(హైదరాబాద్): సెప్టెంబర్ 25, డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రాంగణంలో పది ఎకరాల స్థలాన్ని జవహర్ లాల్ నెహ్రూ అర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి (జె.ఎన్.ఎఫ్.ఏ.యూ) కేటాయించడాన్ని నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రభుత్వ ఆలోచనను వెంటనే విరమించు కోవాలని బుధవారం అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ జాయింట్ యాక్షన్ కమిటీ తీవ్రంగా హెచ్చరించింది. జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ప్రొ.పల్లవీ కాబడే, కన్వీనర్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ జి.మహేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, యూనివర్శిటీ డా. బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయానికి జూబ్లీహిల్స్‌లో నాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా 53 ఎకరాల భూమిని కేటాయించి, అయితే తర్వాత టీ -సాట్ దాదాపు 5 ఎకరాల భూమిని తెలంగాణ ప్రభుత్వం అనధికారికంగా కేటాయించిందని వారు తెలిపారు.కేబుల్ బ్రిడ్జి అభివృద్ధికి 4 ఎకరాల భూమిని ఉపయోగించారని అన్నారు.దుర్గం చెరువులో ఇప్పటికే మరో 5 ఎకరాలకు పైగా నీట మునిగిందని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది విద్యార్థులకు సేవలను అందించడానికి నిర్మించిన వివిధ కార్యాలయ భవనాలతో విశ్వవిద్యాలయం 35 ఎకరాల్లో విస్తరించి ఉందని,మల్టీ మీడియా భవనం, ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ లెర్నింగ్ సెంటర్ కోసం ప్రత్యేక




భవనాలను నిర్మించాల్సి ఉందని, నైపుణ్య అభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయాల్సిన అవసరముందని జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

ఈ విశ్వవిద్యాలయం ఎంతో మంది సబ్బండ, పేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దారని,ఇప్పటికే యూనివర్సిటీ లో ఉన్న బిల్డింగ్స్ ఇతర మౌలిక వసతులు సరిపోకపోవడంతో అటు విద్యార్థులు ఇటు ఉద్యోగస్తులు ఇబ్బంది పడుతున్నారని, విద్యార్థుల అవసరాల కోసం భవనాలు నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ తరుణంలో తెలంగాణ ప్రభుత్వం యూనివర్సిటీ స్థలాలను ఇతరులకు కేటాయిస్తే భవిష్యత్తులో తమ యూనివర్సిటీ అభివృద్ధికీ, విస్తరణకు అవకాశం ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం తమ ఆలోచనను విరామించుకోకపోతే తీవ్రమైన ఉద్యమం ప్రారంభిస్తామని జాయింట్ యాక్షన్ కమిటీ,అన్ని ఉద్యోగ సంఘాలు,దళిత బడగు బలహీనవర్గాల సంఘాల నాయకులు తెలంగాణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులూ జి.మహేశ్వర్ గౌడ్, డా.రవీంద్రనాథ్ సోలమన్, డా.వెంకటేశ్వర్లు, డా.నారాయణ రావు, డా.బానోత్ ధర్మ ఎం.రుషేంద్రమని, ప్రొ.పుష్పా చక్రపాణి, ప్రొ.మాధురి, ప్రొ.మేరీ సునంద,డా.పి.వెంకట రమణ,డా.ఎల్వీకే రెడ్డి, ఎండి.హబీబుద్దీన్, కాంతం ప్రేమ్ కుమార్, డా.యాకేష్ దైద,రజనీ కాంత్ ఎక్కువ సంఖ్యలో ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుల గణన.. నాలుగైదు రోజుల్లో విధి విధానాలు పూర్తిచేస్తాం

## బీసీ సంఘాల విస్తృత స్థాయి సమావేశంలో పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్



సనత్‌నగర్‌ప్రజావినికిడి,: కులగణన కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని, అది జరగనిదే స్థానిక సంస్థల ఎన్నిక లు జరగవని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు.యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ల నియామకాల్లో కూడా నలుగురు బీసీలకు, ఇద్దరు ఎస్సీలు, ఒక ఎస్టీకి అవకాశం ఇవ్వాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు చెప్పారు. 'సమగ్ర కుల గణన-బీసీ రిజర్వేషన్ల పెంపుపై'బీసీల రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం బుధవారం బేగంపేటలోని టూరిజం ప్లాజా హోటల్‌లో జరిగింది. బీఆర్ఎస్ కూడా కులగణనకు మద్దతు అంటూ ఇప్పుడు చెబుతోందని, గత పదేళ్లు ఆ పార్టీ ఏం చేసిందని ప్రశ్నించారు. కామారెడ్డి డిక్లరేషన్‌కు అనుగుణంగా కులగణన జరిపి తీరుతామని, ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. మాజీ ఎంపీ వి.హనుమంతరావు మాట్లాడుతూ కులగణన చేసి తీరాల్సిందేనన్నారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కులగణనపై గత ఆరు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఉద్యమాలు చేపట్టామని, చివరిగా హైకోర్టులో కేసు కూడా వేశామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కులగణనపై స్పష్టమైన హామీ ఇవ్వడంతోనే తాము కులగణన మార్చ్ చేపట్టాలనే ఆలోచనను విరమించుకున్నామని జాజుల తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ధనుష్ మూవీలో అర్జున్‌రెడ్డి భామ



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న వన్ ఆఫ్ ది టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్లలో ఒకడు కోలీవుడ్ స్టార్ యాక్టర్ ధనుష్ రీసెంట్‌గా రాయన్‌తో బ్లాక్ బస్టర్‌ను ఖాతాలో వేసుకున్న ధనుష్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో నటిస్తోన్న కుబేర షూటింగ్ దశలో ఉంది. ఇక ప్రస్తుతం ఇడ్లీ కడై టైటిల్‌తో రాబోతున్న సినిమా కూడా చేస్తున్నాడు. కాగా ఈ చిత్రంలో అర్జున్ రెడ్డి హీరోయిన్ షాలినీ పాండే కీలక పాత్రలో నటిస్తున్నట్టు తాజా వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. దీనికి సంబంధించి మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదే నిజమైతే లాంగ్ గ్యాప్ తర్వాత ప్రేక్షకుల ముందుకు రాబోతున్న అర్జున్ రెడ్డి భామను ధనుష్ సిల్వర్ స్క్రీన్‌పై ఎలా ప్రజెంట్ చేయబోతున్నాడన్నది ఆసక్తికరంగా మారింది. ఈ చిత్రంలో నిత్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. అరుణ్ విజయ్, సత్యరాజ్, అశోక్ సెల్వన్, రాజ్‌కిరణ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆకాశ్ (డెబ్యూ) నిర్మిస్తోన్న ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. జీవీ ప్రకాశ్ కుమార్ ఇప్పటికే 2 పాటలను కంపోజ్ చేయగా.. ప్రస్తుతం పాటల చిత్రీకరణ కొనసాగుతున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం.



# డ్రగ్స్ రహిత సమాజాం కోసం..

## ఎన్టీఆర్ లఘుచిత్రం విడుదల



తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా థియేటర్లలో విడుదలకు రెడీగా ఉన్న సినిమాలకు సంబంధించి టికెట్ రేట్లు పెంచుకునేందుకు సర్కార్ దగ్గరికి వచ్చే ప్రొడ్యూసర్స్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొన్ని షరతులు విధించిన విషయం తెలిసిందే. దీని ప్రకారం ఇకపై ప్రతి సినిమాకు ముందు సైబర్ క్రైమ్, డ్రగ్స్ పై అవగాహన కల్పించేలా వీడియోలు చేయాలనే షరతు పెట్టారు. ఈక్రమంలో మరో రెండు రోజుల్లో జూ. ఎన్టీఆర్ దేవర సినిమా విడుదవుతున్న క్రమంలో టికెట్ రేట్ల పెంపుదల కోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రత్యేక అనుమతులు ఇవ్వడం, జీవోలు కూడా జారీ చేశారు. ఈ నేపథ్యంలో డ్రగ్స్ రహిత సమాజం కోసం తెలంగాణ ప్రభుత్వానికి మద్దతుగా జూనియర్ ఎన్టీఆర్ పిలుపునిచ్చారు. ఎంతో మంది యువత డ్రగ్స్‌కు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఓ వీడియోను రిలీజ్ చేశాడు. ఇప్పుడు ఈ వీడియో సోషల్‌మీడియాలో బాగా చక్కర్లు కొడుతుంది.

# విశ్వం ఇద్దరికీ పరీక్షే



మాచో స్టార్ గోపీచంద్ , దర్శకుడు శ్రీను వైట్ల కలయికలో తెరకెక్కుతున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ సినిమా 'విశ్వం' ఇటీవల విడుదలైన టీజర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సినిమాపై అంచనాలు మరింత పెంచింది. ఈ భారీ బ్జడెట్ మూవీని దోనేపూడి చక్రపాణి సమర్పణలో చిత్రాలయం స్టూడియోస్, పీపుల్ మీడియా పతాకాలపై వేణు దోనేపూడి, టీజీ విశ్వ ప్రసాద్ ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఇందులో రెండో పాటను తాజాగా విడుదల చేశారు. గోపీచంద్ సరసన కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'విశ్వం'లో ఫస్ట్ సింగిల్ 'మొరాకో మగువకు' అనే పాట చార్ట్ బస్టర్ రెస్పాన్స్ తో అదరగొట్టింది. రీసెంట్ గా ఫస్ట్ సింగిల్ తో మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలు పెట్టిన 'విశ్వం' టీం మంగళవారం ఈ సినిమాలోని సెకండ్ సాంగ్ ను రిలీజ్ చేసింది. 'మొండి తల్లి పిల్ల నువ్వు' అనే ఈ పాట మదర్ ఎమోషన్ తో అద్భుతంగా ఉంది. ఈ హార్ట్ టచింగ్ సాంగ్ ను మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్ కంపోజ్ చేశారు. సినిమాలో ఉన్న లిరిక్స్ కూడా నెక్ట్స్ లెవెల్ అనేలా ఉన్నాయి. శ్రీ హర్ష ఈమణి ఈ పాటకు లిరిక్స్ రాశారు. ఇక సాహితి చాగంటి వాయిస్ ఈ పాటకు మరో హైలెట్ అని చెప్పొచ్చు. ఇక తాజాగా రిలీజ్ అయిన 'మొండి తల్లి పిల్ల నువ్వు' అనే ఈ పాట మదర్ డాటర్ సెంటిమెంట్ తో వచ్చింది. సాంగ్ సినిమాలోని ఎమోషనల్ డెప్త్ ని తెలియజేసే విధంగా ఉంది. అయితే పాపతో హీరో గోపీచంద్ కు ఉన్న బాండింగ్ ని మాత్రం ఈ పాటలో రివీల్ కాకుండా జాగ్రత్త పడ్డారు మేకర్స్. కానీ సాంగ్ విన్నాక ఇద్దరి మధ్య ఉండే ఎమోషన్ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది. గోపీచంద్ గత కొంతకాలంగా వరుస డిజాస్టర్ లను తన ఖాతాలో వేసుకుంటున్న విషయం తెలిసిందే. ఇక శ్రీను వైట్ల చివరి సినిమా ఏంటో కూడా ఎవ్వరికీ గుర్తులేదు. ఇప్పుడు వీళ్ళిద్దరి కాంబినేషన్లో వస్తున్న ఫస్ట్ మోస్ట్ అవైటెడ్ మూవీ 'విశ్వం'. టీజర్ తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా అక్టోబర్ 11న గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది. మరి ఈ మూవీతోనైనా వీరిద్దరి ఖాతాలో హిట్ పడుతుందేమో చూడాలి.

# సూపర్ స్టార్ తో అనగానే షాక్ అయ్యా!

తమిళ్ సూపర్ స్టార్ రజినీకాంత్ 'వేట్టయాన్' సినిమాతో దసరా కానుకగా అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. భారీ అంచనాల నడుమ టీజే జ్ఞానవేల్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో హీరోయిన్ గా సీనియర్ నటి మంజు వారియర్ నటించింది. ఇటీవల రజినీకాంత్, మంజు వారియర్ కాంబోలో వచ్చిన మనసిలాయో పాట కి మంచి స్పందన దక్కింది. ముఖ్యంగా ఆ పాటలో మంజు వారియర్ లుక్ కి, ఆమె వేసిన స్టెప్స్ కి మంచి స్పందన దక్కిన నేపథ్యంలో సినిమా పై ఒక్కసారిగా అంచనాలు పెరిగాయి. తాజాగా హీరోయిన్ మంజు వారియర్ మీడియా ముందుకు వచ్చి సినిమా గురించి పలు ఆసక్తికర విషయాలను షేర్ చేసింది. మంజు వారియర్ మాట్లాడుతూ... గత సంవత్సరం నేను తునివు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాను. ఆ సినిమా కథను వినోద్ గారు నాకు చెప్పిన సమయంలో హీరో అజిత్ అనే విషయాన్ని చెప్పలేదు. కానీ ఆయనతో సినిమా అనగానే నేను సర్‌ప్రైజ్ అయ్యాను. ఆ సినిమాలో అజిత్ గారితో నటించడం చాలా సంతోషం కలిగించింది. ఆ సినిమా తనకు చాలా ప్రత్యేకంగా నిలిచింది. జై భీమ్ సినిమా చూసిన సమయంలో చాలా సార్లు ఒక్కసారి అయినా జ్ఞానవేల్ సర్ దర్శకత్వంలో నటించాలని అనుకున్నాను. తక్కువ సమయంలోనే ఆయన దర్శకత్వంలో నటించే అవకాశం దక్కిందని చెప్పుకొచ్చింది. వేట్టయాన్ సినిమా కథ ను నా వద్దకు జ్ఞానవేల్ సర్ తీసుకు వచ్చిన సమయంలో సర్‌ప్రైజ్ అయ్యాను. అదే సమయంలో ఆయన రజినీకాంత్ సర్ ఈ సినిమాలో నటిస్తున్నారని చెప్పినప్పుడు షాక్ అయ్యాను. ఆయనతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం రావడంతో చాలా సంతోషంగా అనిపించింది. ఆయనతో ఒక్క సినిమా అయినా చేయాలని ఆశ పడుతున్న నాకు పెద్ద అవకాశం దక్కిందని చెప్పుకొచ్చింది. వేట్టయాన్ సినిమా లో తన పాత్ర చాలా విభిన్నంగా ఉంటుందని చెప్పుకొచ్చింది. రజినీకాంత్ తో నటించిన ప్రతి సన్నివేశం చాలా స్పెషల్ గా తనకు నిలిచి పోతుందని అంది. మనసిలాయో పాటకు ఈ స్థాయి స్పందన వస్తుందని మేము అనుకోలేదు. పాటలో సింపుల్ స్టెప్స్ తో పాటు, ఔట్ ఫిట్ ని బాగా డిజైన్ చేశారు. అందుకే ఆ పాటకు ఇంతటి క్రేజ్ దక్కింది. తప్పకుండా ప్రేక్షకులు అంతా సినిమాలో ఆ పాటను మరింతగా ఇష్టపడుతారు అంటూ ఆమె పేర్కొంది. నా కెరీర్ లో ఎన్నో పాటల్లో నటించాను. కానీ ఇంతటి హిట్, పాజిటివ్ రెస్పాన్స్ దక్కిన పాట మాత్రం ఇదే అంటూ మంజు వారియర్ ఆనందాన్ని వ్యక్తం చేసింది. ముందు ముందు ఈ సినిమాతో తనకు మంచి పేరు వస్తుందని ఆశిస్తున్నట్లుగా మంజు వారియర్ తెలియజేసింది. దసరా కానుకగా రాబోతున్న ఈ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం ఖాయం అంటూ ఆమె ధీమా వ్యక్తం చేసింది.



మంజు వారియర్

. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ ఛేంజర్' మీదున్న అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఈ చిత్రంలో చరణ్ కు జోడీగా కియారా అద్వానీ నటిస్తోంది. శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. క్రిస్మస్ సందర్భంగా సినిమాను తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నారు.'గేమ్ ఛేంజర్' అప్‌డేట్స్ కోసం ఫ్యాన్స్, సినీ లవర్స్ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో మేకర్స్ మూవీ నుంచి మరో క్రేజీ అప్‌డేట్‌ను ఇచ్చేశారు. సెప్టెంబర్ 28న సినిమా నుంచి సెకండ్ సాంగ్ 'రా మచ్చా మచ్చా' ప్రోమో విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలియజేశారు. పల్లవిలోని లైన్స్ చూస్తుంటే.. మ్యూజికల్ సెన్సేషన్ తమన్ నుంచి పక్కా మాస్ బీట్ సాంగ్ ఆడియెన్స్‌ను అలరించబోతోందని అర్థమవుతోంది. ఈ పాటను ప్రముఖ లిరిసిస్ట్ అనంత్ శ్రీరామ్ రాశారు. ఈ చిత్రంలో అంజలి, సముద్రఖని, ఎస్ జే సూర్య, శ్రీకాంత్, సునీల్, జయరాం, నవీన్ చంద్ర కీలక పాత్రలను పోషించారు.

# సెప్టెంబర్ 28న 'గేమ్ ఛేంజర్' సెకండ్ సాంగ్ 'రా మచ్చా మచ్చా' ప్రోమో




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613